## కాకాణిని కలిసిన అక్కంపేట నేతలు



కాకాణికి శుభాకాంక్షలు తెలుపుతున్న అక్కంపేట నేతలు

**మనుబోలు, జనవరి 15 (ఆంధ్రప్రభ) :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని మనుబోలు మండలం అక్కంపేట నేతలు సంక్రాంతి సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో పల్లంరెడ్డి శ్రీహరి రెడ్డి, అంబటి శ్రీనివాసులు రెడ్డి, తాటపరెడ్డి సతీష్ రెడ్డి, అంబటి శేషురెడ్డి, రాపూరు ఓబయ్య, కంక్రాకి శ్రీనివాసులు, పెనుబల్లి రామకృష్ణారెడ్డి, దండు అమర్నాథరెడ్డి, పల్లంరెడ్డి భాస్కర్ రెడ్డి , శ్రీనివాసులు, నిండలి వీరేంద్ర, మంద శ్రీనివాసులు ఉన్నారు.

## పశువులకు ప్రత్యేక పూజలు



గోశాలలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**సంగం, జనవరి 15 (ఆంధ్రప్రభ) :** సంగం తూర్పు వీధి గంగమ్మ గుడి ప్రాంతంలో రైతులు కనుమ పండుగను పురస్కరించుకుని పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పశువుల దొడ్డిలో ప్రత్యేకంగా కనుమను పురస్కరించుకుని కాట్రాయుడు దేవుడికి పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా పశువుల దొడ్డి ఆకృతిని వేసి కాట్రాయుడు దేవుడికి పూజలు చేశారు. తమను తమ పశువులను చల్లగా చూడాలని మొక్కుకున్నారు.

## వెంకటేశ్వర స్వామి భక్తుల భిక్షాటన



పురవీధుల్లో భిక్షాటన చేస్తున్న స్వామి వారి భక్తులు

**ఉదయగిరి, జనవరి 15 (ఆంధ్రప్రభ) :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామ పురవీధులలో మంగళవారం వెంకటేశ్వర స్వామి భక్తులు భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు గ్రామంలో గోవింద నామాలతో పాదయాత్ర చేస్తూ ఈ కార్యక్రమాన్ని పవిత్రంగా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ సుమారు 20 మంది గ్రామస్తులు తిరుమలకు పాదయాత్రతో వెళ్తున్నట్లు తెలిపారు. పాదయాత్రలో పాల్గొనవలసిన భక్తులు ముందుగా వచ్చి వారి పేరుతో సహా వివరాలను భక్తుల సేవా సమితి నిర్వాహకుడు వెంకటేశ్వర్లును కలసి ముందస్తు సమాచారం తెలుసుకోవాలన్నారు. గ్రామస్తులు భిక్షాటన సందర్భంగా వచ్చిన వెంకటేశ్వర స్వామి భక్తులకు మర్యాదలు చేసి స్వామివారి కరుణ కటాక్షాలు పొందారు.

## మత్స్యకారుల పక్షపాతి.. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

- మత్స్యకార నేత అవుల రవీంద్ర



మత్స్యకార నేత అవుల రవీంద్ర

**విడవలూరు, జనవరి 15 (ఆంధ్రప్రభ) :** వేమిరెడ్డి దంపతులు మత్స్యకారుల పక్షపాతిగా వ్యవహరించడం పట్ల తమకు ఆనందాన్ని కలుగ చేసిందని టీడీపీ మత్స్యకార సీనియర్ నేత, మాజీ ఏఎంసి డైరెక్టర్ అవుల రవీంద్ర అన్నారు. బుధవారం మత్స్యకార గ్రామంలో జరిగిన పోలేరమ్మ పొంగళ్లకు విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతిరెడ్డి కోవూరు ఎమ్మెల్యేగా ఉండడం తమ అదృష్టమన్నారు. కోవూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డికి నూతన సంవత్సర, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సొంత నిధులతో ఇళ్ల పట్టాలు అందజేసిన సిద్ధంరెడ్డి



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి

**మర్రిపాడు, జనవరి 15 (ఆంధ్రప్రభ) :** మండల పరిధిలోని చిలకపాడు గ్రామానికి చెందిన సేవా దృక్పథం కలిగిన ప్రజా సేవకుడు సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి ఆయన సతీమణి చిలకపాడు సర్పంచ్ సిద్ధంరెడ్డి రమాదేవిలు పేద ప్రజలకు అండగా ఉండాలన్న సంకల్పంతో ప్రతి సంక్రాంతి పండుగకు శెట్టి సముద్రం గ్రామ దళిత మహిళలకు వస్త్రాలు పంపిణీ చేయడమే కాకుండా ఈ ఏడాది బుధవారం గూడు లేని 60 కుటుంబాల నిరుపేదలకు సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి సొంత నిధులు వెచ్చించి రెండు సెంట్ల స్థలాన్ని ఇల్లు నిర్మించుకునేందుకు హక్కు పత్రాలను అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి వైసీపీ మండల కన్వీనర్ చెన్ను వెంకటేశ్వర రెడ్డి, ఎంపీపీ గంగవరపు లక్ష్మీ శ్రీనివాస నాయుడు, మాజీ కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, చిట్టెం శ్రీనివాసులు, చిలక మస్తాన్ రెడ్డి, బొర్ర ఓబుల్ రెడ్డి, భీమవరం మాజీ సర్పంచ్ బొర్ర వెంకటేశ్వర రెడ్డి, బొర్ర గిరి రెడ్డి, బొర్రా నారాయణరెడ్డి, బొర్రా విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో చెన్నకేశవ స్వామి గ్రామోత్సవం



ఊరేగింపులో చెన్నకేశవ స్వామి

**కలువాయి, జనవరి 15 (ఆంధ్ర ప్రభ) :** మండల కేంద్రమైన కలువాయిలో సంక్రాంతి పండగ సందర్భం గా గ్రామ ప్రజల దేవస్థాన అధికారులు సహకారంతో బుధవారం నడివీ ధులో వెలిసి ఉన్న శ్రీదేవి శ్రీ భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి గ్రామో త్సవం అంగరంగ వైభవంగా నిర్వహి ంచారు. గ్రామస్తులు ఉదయం నుంచి స్వామి, అమ్మవార్లకి ప్రత్యేక కైంకర్యా లు నిర్వహించి దేవ దేవ తామూర్తులని గ్రామంలో ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మా జీ పెంచలకోన దేవస్థాన సభ్యుడు చల్లా రఘు రాం రెడ్డి, కలు వాయి సాగునీటి సంఘం అధ్యక్షుడు చల్లా విజయ భాస్కర్ రెడ్డి, మేకపాటి వెంకట న ర్సా రెడ్డి, అల్లంపాటి వేణు గోపాల్ రెడ్డి, చల్లా జయరామిరెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, అజయ్‌కుమార్ రెడ్డి, పార్లపల్లి అనిల్ రెడ్డి ,పార్లపల్లి దయాకర్ రెడ్డి, యువత, భక్తులు పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30 జనవరి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942512661 | మన్నెపల్లి ఎస్ కుమారి | తండ్రి సేనయ్య మైదాల | 26-3-229, కళ్యాణి నగర్, జివిఆర్ఆర్ కళాశాల దగ్గర, నెల్లూరు, భక్తవత్సలనగర్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524004 | 13-08-2024 | 172482.44 |

**వేలం తేది : 30 జనవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



**ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

Aadhar Housing Finance Ltd

కార్పొరేట్ కార్యాలయం: నెం.802, నటరాజ్ బై రుస్తుంజీ, వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవే, సర్ ఎం.వి.రోడ్, అంధేరీ (ఈస్ట్) ముంబాయి - 400069, మహారాష్ట్ర
నెల్లూరు శాఖ: రెండవ అంతస్తు, పాబోలు ప్లాజా, పాత డోర్ నెం. 16-2-90, కొత్త డోర్ నెం.16-4-140, వెంకట రమణ హోటల్ వెనుక, పొగతోట, నెల్లూరు-524001, (ఆం.ప్ర.)

**ఇ-వేలం-అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నిబంధనలతో చదువుకోబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
ఇందుమూలముగా యావన్మంది ప్రజలు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు గ్యారంటారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఆధార్ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క నెల్లూరు శాఖ యొక్క అధీకృత అధికారిచే దిగువ పేర్కొనబడిన తనఖా ఉంచిన స్థిరాస్తి, స్వాధీనం చేసుకోబడినందున దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం ఎలాంటి తెలియని రుణభారాలతో "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "అక్కడ ఏది ఉంటే అలాగే పద్ధతిన" విక్రయించబడును.

| క్ర స ం. | రుణగ్రహీత (లు)/ సహరుణగ్రహీత (లు)/ గ్యారంటారు(లు) | డిమాండ్ నోటీస్ తేదీ మరియు మొత్తం | స్థిరాస్తి యొక్క వివరం | రిజర్వు ధర (ఆర్‌పి) | బయానా సొమ్ము ధరావతు (ఇఎండి) (ఆర్‌పి యొక్క 10%) | స్వాధీనతా స్వభావం |
|---|---|---|---|---|---|---|
| 1. | (లోన్ కోడ్ నెం. 20400001765 నెల్లూరు శాఖ) సుధాకర్ రెడ్డి పంబల (రుణగ్రహీత) జయలక్ష్మి పంబల (సహ రుణగ్రహీత), కామాక్షి పుటెక (గ్యారంటారు) | 09-09-2024 ₹ 7,13,944.00 | 85-1, ములగలవీధి, సర్వే నెం. 85-1, అసెస్‌మెంట్ నెం. 223, ములగలవీధి, గంగపట్నం గ్రామపంచాయతీ, నెల్లూరు -524313, ఆంధ్రప్రదేశ్. **సరిహద్దులు: తూర్పు:** ఎం. రమణయ్య ఇల్లు, **పడమర:** సిమెంటు రోడ్డు, **ఉత్తరం:** డి బ్రహ్మయ్య స్థలం మరియు **దక్షిణం:** పి క్రిష్ణయ్య ఇల్లు. | ₹11,91,330.00 (పదకొండు లక్షల తొంబై ఒక వేల మూడు వందల ముప్పై రూపాయలు మాత్రమే) | ₹ 1,19,133.00 (ఒక లక్షా పందొమ్మిది వేల ఒక వందా ముప్పై మూడు రూపాయలు మాత్రమే) | భౌతిక |

1. కెవైసి, టెండరు ఫారం మరియు అంగీకరించిన నియమ నిబంధనలు (టెండరు డాక్యుమెంట్లు) తోపాటు బయానా సొమ్ము ధరావతు యొక్క డిడిని https://bankeauctions.com పై అప్‌లోడ్ చేయబడిన లేదా పైన పేర్కొన్న శాఖ కార్యాలయ చిరునామా వద్ద సమర్పించుటకు చివరి తేది: 30-01-2025న సా॥5.00గం.ల వరకు. చివరి తేదీ తరువాత స్వీకరించబడే టెండరు డాక్యుమెంట్లను చెల్లని టెండరుగా భావించడం జరుగుతుంది మరియు ఇందుకనుగుణంగా తిరస్కరించడం జరుగును. ఇఎండిపై ఎలాంటి వడ్డీ చెల్లించబడదు.
2. ఆస్తి కొరకు బిడ్/ఆఫరు తెరచు తేది (వేలం తేది) https://bankeauctions.com పై 31-01-2025న ఉ॥ 10.00 గం.ల నుంచి ఉ॥ 11.00 గం.ల వరకు.
3. పైన తెలిపిన ఆస్తికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఎటువంటి ఏదేని బకాయిలకు ఎహెచ్‌ఎఫ్ఎల్ బాధ్యత వహించదు. ఆస్తి "ఎక్కడ ఉన్నది అక్కడ ప్రాతిపదికన, ఏది ఉంటే అది ప్రాతిపదికన మరియు ఎలా ఉంటే అలా ప్రాతిపదికన" వేలం వేయబడుతుంది.
4. డిమాండు డ్రాఫ్ట్ ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేర మాత్రమే ఉండవలెను.
5. వేలం/బిడ్డింగ్ వెబ్‌సైట్ https://bankeauctions.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే ఉంటుంది. ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు ముందు వివరణాత్మక నియమాల కొరకు వెబ్‌సైట్‌ను చూడవలసిందిగా బిడ్డర్లకు సలహా ఇవ్వబడుచున్నది.
6. ఆసక్తిగల బిడ్డర్లు లింక్ https://bankeauctions.com/registration/signup ద్వారా పోర్టల్ మెస్సర్స్ సి 1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వద్ద వారి పేర్లను నమోదు చేసుకోవలెను మరియు ఉచితంగా వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవలెను. భావి బిడ్డరు వెబ్‌సైట్ https://bankeauctions.com ద్వారా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చును.
7. తదుపరి వివరాలకు సంప్రదించండి: ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, తూములూరి జయేంద్ర భాస్కర్, శాఖ (సంప్రదించవలసిన నెం. 9885511243) లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ ప్రభాకరన్ (సంప్రదించవలసిన నెం.+91 7418281709), ఇ-మెయిల్: tn@c1india.com & support@bankeauctions.com, మొబైల్ నెం.: +91 7291981124/25/26. తేదీ నాటికి, పై స్థిరాస్తులు/హామీగల ఆస్తుల అమ్మకం, బదలాయింపు మరియు / లేదా డిస్పోజింగ్ నుండి ఎహెచ్‌ఎఫ్ఎల్ / ఎహెచ్‌ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి ఎలాంటి రిస్ట్రైనింగ్ ఆర్డర్ మరియు / లేదా కోర్ట్ ఇంజెంక్షన్ లేదు.
8. అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నిబంధనలకొరకు, దయచేసి ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎహెచ్‌ఎఫ్ఎల్), హామీగల రుణదాత యొక్క వెబ్‌సైట్ అనగా www.aadharhousing.com లో ఇవ్వబడిన లింక్‌ను చూడండి.
9. వేలం కొరకు బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/- ఉంటుంది.

ప్రదేశం : నెల్లూరు
తేది : 16-01-2025

సం/- అధీకృత అధికారి
ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్